www.prajakalam.in
epaper.prajakalam.in

# ప్రజా కలం

RNI No.TELTEL/2010/33275

PRAJA KALAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

ఆదివారం | 10-08- 2025 సంపుటి: 16 , సంచిక: 127, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

# వివాహ స్వర్ణోత్సవ ఆహ్వానం














## జయలక్ష్మి - పొత్తూరి సుబ్బారావు గార్ల

## వివాహ స్వర్ణోత్సవ వేడుకలు

మిమ్మల్ని అలరించబోతున్న
సాహిత్య కార్యక్రమాలు



కడియాల ప్రభాకరరావుచే
అన్నమాచార్య కీర్తనలు

సూరవరపు వల్లి యశస్వినిచే
కూచిపూడి నృత ప్రదర్శన





'సప్తపది' కవిసమ్మేళనం
(సప్త కవి/కవయిత్రులచే)
నిర్వహణ: పెద్దూరి వెంకటదాసు

పెద్దూరి వెంకటదాసు సంపాదకత్వంలో ప్రచురించిన
'సాహిత్యంతో మా సహవాసం'
పుస్తకావిష్కరణ
ఆవిష్కర్త: డా॥కె.వి.రమణాచారి
ఐ.ఎ.ఎస్.(రి)




ప్రముఖులచే ముత్యాల్లాంటి మాటలు

ఆగస్టు 10, 2025 ఉ॥10.00 ల నుండి
వేదిక: కోనసీమ ద్రావిడ సంఘం హాలు,డోర్.నెం.1-8-522/24/1,
మెట్రో పిల్లర్ నెం. 1117 మధిరాలయ బార్ వెనుక, చిక్కడపల్లి-500020.



ప్రమాదకర విద్యుత్ నెట్వర్క్ సరిదిద్దడానికి సామూహిక ప్రక్రియకు శ్రీకారం

# విద్యుత్ ప్రమాదాల సమూల నిర్మూలనే లక్ష్యం

## - ప్రతీ సెక్షన్లో కనీసం రోజుకు రెండు చోట్ల సరిదిద్దాలి -కదిలిన విద్యుత్ యంత్రాంగం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా కలం)

రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ ప్రమాదాలను సమూలంగా నిర్మూలించడానికి, ఏళ్ల తరబడి మిగిలిపోయిన, పాతబడిపోయి దుర్భరంగా, ప్రమాదకరంగా ఉన్న నెట్వర్క్ ను సరిదిద్దే ప్రక్రియకు ఎన్పీడీసీఎల్ యంత్రాంగం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. అందుకు అనుగుణంగా ప్రతి సెక్షన్లో కనీసం రోజుకు రెండు చొప్పున ప్రమాదాలకు అవకాశం ఉన్న స్థలాలను కనుగొని వాటిని సరిదిద్ది ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, సిబ్బందికి లక్ష్యాన్ని నిర్దేశించారు. మనుషుల ప్రాణాలు చాలా విలువైనవని, భవిష్యత్తులో ఒక్క ప్రాణం కూడా అస్తవ్యస్తమైన నెట్వర్క్ వల్ల పోవడానికి వీలులేదని, అలా జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదాలకు కారణాలుగా భావిస్తున్న ముఖ్యమైన పారామితులు (వల్నరబుల్ లొకేషన్లు) ఇవీ...

అస్తవ్యస్తంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ స్ట్రక్చర్లు, తుప్పు పట్టి పాడైపోయిన ఎర్తు పైపులు, వంగిపోయిన స్తంభాలు, వదులుగా వేలాడుతున్న తీగలు, రెండు స్తంభాల మధ్య డెబ్బై మీటర్ల కంటే ఎక్కువ నిడివి ఉన్న వాటి నడుమ మధ్యంతర స్తంభాలు, సిమెంటు ఊడిపోయి ఇనుప రాడ్లు తేలిన స్తంభాలు, ఇరువైపుల నుండి విద్యుత్ సరఫరా కలిగియున్న ఫీడర్ల యొక్క డబల్ ఫీడింగ్ పాయింట్ల వద్ద ఒక స్పాన్ లో విద్యుత్ నిర్వీర్యం చేయడం, ఒకే స్తంభం పై ప్రయాణిస్తున్న హెచ్టి-ఎల్టీ లైన్ల మధ్య దూరం కనీసం ఐదు అడుగులు ఉండేలా చూడడం, ఇళ్లకు దగ్గరగా, ఇండ్ల మీదుగా వెళ్లే లైన్లను కనీస దూరానికి మార్చి మనుషులు షాక్ కు గురికాకుండా చూడడం, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల వెంట లైన్లు క్రాస్ అయినప్పుడు భూమి నుండి ప్రామాణిక ఎత్తును పాటించడం, ఎత్తు తక్కువగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలను పెంచడం, సిబ్బంది స్వయం రక్షణ జాగ్రత్తలు తీసుకోవడం. ఇలా 12 ముఖ్యమైన సమస్యలుగా గుర్తించారు.

**నడుం బిగించిన యంత్రాంగం**

గత రెండు మూడు రోజుల నుండి డివిజన్ వ్యాప్తంగా ప్రతి సెక్షన్లో స్థానిక క్షేత్ర స్థాయి సిబ్బంది తాము గుర్తించిన సమస్యలను ఆన్లైన్లో నమోదు చేసి వాటిని సరిదిద్దే పనికి ఉపక్రమించారు. చిన్న పనులు సిబ్బంది నిర్వహిస్తూ, పెద్దవాటిని కాంట్రాక్టర్ల ద్వారా చేపిస్తూ రోజువారీగా అప్లోడ్ చేస్తున్నారు. ఈ సెక్షన్లో ప్రతిరోజు ఏ పని జరుగుతున్నది అన్న విషయం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పనులు వేగవంతం చేయడానికి యాజమాన్యం దిశా నిర్దేశం చేస్తున్నది.

**ఈ పనుల వల్ల చేకూరే ప్రయోజనాలు**

ఏళ్ళ తరబడి పేరుకుపోయిన పాత నెట్వర్క్ ను సరిదిద్దడం వల్ల విద్యుత్ ప్రమాదాలనుండి మనుషులను, మూగజీవాలను రక్షించవచ్చు. ముఖ్యంగా విద్యుత్ సంస్థ పట్ల వినియోగదారుల్లో ఒక మంచి నమ్మకం ఏర్పడుతుంది. సంస్థ పేరు ఇనుమడిస్తుంది. జాతీయ స్థాయిలో డిస్కంల పనితీరు మెరుగు పడటం వల్ల పరపతి రేటింగ్ పెరిగి ప్రభుత్వాలు, వివిధ ఆర్థిక సంస్థల ద్వారా ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. అంతిమంగా వినియోగదారులే లబ్ది పొందుతారు.



**పొలం బాట**

క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవడానికి నేరుగా రైతుల వద్దకే వెళ్ళి మాట్లాడి తక్షణం పరిష్కరించడానికి ప్రతీ వారం ఒక రోజు పొలం బాట కార్యక్రమం రూపొందించబడింది. అధికారులు, సిబ్బంది, కార్మికులు గుర్తించబడిన ప్రమాదాలకు ఆస్కారం ఉన్న లైన్ లను సరిదిద్దడం వల్ల వినియోగదారులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ సమస్యలు, సామర్థ్యం పెంపుదల, అదనపు ట్రాన్స్ఫార్మర్ల మంజూరు, కొత్త కనెక్షన్ల విడుదలలో వేగం, రైతులు విద్యుత్ సిబ్బంది కి సమాచారం లేకుండా, స్వయంగా ట్రాన్స్ఫార్మర్లపై ఫ్యూజ్ లు మార్చే ప్రక్రియలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేయడం, ఆ పనులకు ఖచ్చితంగా స్థానిక సిబ్బందికి సమాచారం ఇవ్వడం మొదలగు జాగ్రత్తలు, విషయాలు రైతుల దృష్టికి తేవడం జరుగుతుంది. ఈ పొలం బాట మంచి సత్ఫలితాలను ఇస్తుందనడంలో సందేహం లేదు.





**ఇది నిరంతర ప్రక్రియ:**
**జి.మధుసూదన్, డిఈ, మెట్ పల్లి**

విద్యుత్ యాజమాన్యం ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో సిబ్బందిని కార్యోన్ముఖులను చేస్తూ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తాం. స్వయం రక్షణ జాగ్రత్తలు తీసుకోకుండా పని చేసే సిబ్బందిని గుర్తించి వారి జీతం నుండి రూ.3 వేలు కోత విధిస్తున్నాం.






**గొప్ప భవిష్యత్తుకు పునాది:**
**దురిశెట్టి మనోహర్, ఏడీఈ, మెట్ పల్లి.**

ప్రతీ గ్రామంలో చేపడుతున్న ప్రమాదకర నెట్వర్క్ ను సరిదిద్దే ప్రక్రియ ఒక మంచి పరిణామం. రాబోయే కాలంలో విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తగ్గించాలనేదే మా లక్ష్యం. అందుకు సిబ్బంది సమర్థవంతంగా సేవలు అందిస్తున్నారు. ఈ పనుల ద్వారా వినియోగదారులు, రైతుల అభిమానం చూరగొంటాం.



## దేవాలయానికి అడ్డంగా దుకాణాలు

### భక్తుల ఆందోళన.

జగిత్యాల ఆగస్టు 09 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

జగిత్యాల పట్టణం మార్కెట్లోని ప్రముఖ భవానీ శంకర శ్రీనివాసా ఆంజనేయస్వామి దేవాలయం కి అడ్డంగా షెడ్లు వేసుకొని కూరగాయల దుకాణాలు నిర్వహిస్తూ భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపిస్తూ శనివారం పెద్ద ఎత్తున భక్తులు ఆందోళనకు దిగారు. మార్కెట్లో అతి పురాతనమైన వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ప్రతిరోజు వందలాది మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. కోరిన కోర్కెలు తీరుతాయని ప్రతి శనివారం 101 ప్రదక్షణలు చేస్తుంటారు. వివిధ పండుగల సందర్భంలో వందలాదిమంది భక్తులు దర్శనానికి వస్తుంటారు. అయితే కొంతమంది దేవాలయ ప్రవేశ ద్వారానికి ఆనుకొని అక్రమంగా షెడ్లు వేసుకొని కూరగాయల వ్యాపారాన్ని నిర్వహిస్తూ భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, షెడ్లను పక్కకు జరిపించాలని గత కొంతకాలంగా మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులు, ధర్మకర్తల మండలి సభ్యులు, వివిధ హిందూ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున రోడ్డుమీదకు వచ్చి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దేవాలయం ముందు వ్యాపారుల షెడ్లను తొలగించి దేవాలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆలయ ఈవో మున్సిపల్ కమిషనర్ ను లిఖిత పూర్వకంగా కోరారు. భక్తుల ఆందోళన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు చేరుకొని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో దేవాలయం ముందు ఉన్న షెడ్లను తొలగిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇవ్వడంతో భక్తులు ఆందోళన విరమించారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం.

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా కలం)లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన



మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బిల్డింగ్ లో ఉచిత కంటి వైద్య శిబిరం తో పాటు పద్మాక్షి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం డాక్టర్ పుప్పాల సాగర్ పటేల్, ఉప్పల సంధ్యారాణి పటేల్ ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రజలు ఈ కంటి వైద్య శిబిరంను, హెల్త్ క్యాంపు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు, కార్యదర్శి జైపాల్ రెడ్డి , కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్, ఇల్లెందుల శ్రీనివాస్, గుండా రాకేశ్, కంఠం శివ చరణ్. గంగాధర్ లు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయంలో ఘనంగా జంధ్యాల పూర్ణిమ వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా కలం)శ్రావణ పూర్ణిమ పురస్కరించుకొని మెట్టుపల్లి శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మార్కండేయ మందిరం కమ్యూనిటీ భవనం లో జంధ్యాల పూర్ణిమ కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పద్మశాలి కుల సభ్యులు మార్కండేయని పల్లకి సేవలో భక్తి భజనలతో ఓంకారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి జంధ్యాల పండుగ నిర్వహించడం జరుగుతుందని ఇది ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం,ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, అన్నం నాగరాజ్, గుంటుక గౌతమ, ప్రధాన కార్యదర్శి భీమనాథ్ సత్యనారాయణ, కోశాధికారి బేతు భాస్కర్, సాంబార్ ప్రభాకర్, ఎంపీడీవో గంగుల సంతోశ్, మామిడాల శంకర్, కట్టెకోళ్ల భూమయ్య, వద్దేపల్లి చిన్నయ్య, వంగర ద్విజేంద్ర, ధ్యావన పెల్లి గణేశ్, గురుడు హనుమాన్లు, కటుకం గంగాధర్,ఆడిపు శివాజీ, వివేకు, బెతు లక్ష్మణ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు పోపా సంఘ సభ్యులు పట్టణ పద్మశాలి కుల సభ్యులు పాల్గొన్నారు.



## సాంప్రదాయ బద్ధంగా రక్షాబంధన్ వేడుకలు

### రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్న సోదరి సోదరులు..



ఇబ్రహీంపట్నం ఆగస్టు 9 (ప్రజా కలం ప్రతినిధి) :హిందూ సాంప్రదాయ ప్రకారం రక్షాబంధన్ వేడుకలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవడం అనవైతిగా వస్తుంది ప్రతి శ్రావణ మాస పౌర్ణమి రోజు సోదరి సోదరీమణులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేస్తారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట. ఇబ్రహీంపట్నం. గోధుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకిర్ కోండాపుర్ ,వేములకుర్తి, బర్దిపుర్ మూలరాంపుర్ ,ఎర్దండి,కోమటి కొండాపూర్, కేశాపూర్,కోజన్ కొత్తూరు, డబ్బా,వర్షకోండ,ఎర్రపుర్ గ్రామాలలో శనివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా అక్క చెల్లెలు అన్నాతమ్ములకు బోట్టు పెట్టి రాఖీ కట్టి మంగళహారతి ఇచ్చి ,అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని ఆశీర్వచనం చేస్తారు.పలు చోట్ల మెక్కలు బహుమనం ఇచ్చారు. అనంతరం పలు కానుకలను అందించి ఆడబిడ్డను ఆశీర్వదిచటం అనాయితి. సాంప్రదాయబద్ధంగా రక్షాబంధన్ వేడుకలు జరిగాయి.

**భుమి కంపిచిదని..పర్వాన కుడుకలు చక్కర్లు...!**

రాఖీ పౌర్ణమి మొదలుకొని అమావాస్య వరకు 12 సంవత్సరాలకు ఒకసారి పరవాన(పుష్కరం)కి ఓక్క సారి కుడుకలు చాకర్ల కార్యక్రమం ఆనవాయితీగా జరిగినట్లు పూర్వికులు చెబుతున్నారు.శనివారం జగిత్యాల జిల్లా లో పర్వన కుడకలు చెక్కర్ల కార్యక్రమంలో భాగంగా భుమి కంపిచినందుకు (స్వల్ప భుకంపం వచ్చిదని)ఇంట్లో ఉన్న అందరికీ తమ తోడ బుట్టిన అడబిడ్డ లేదా వారి కుమార్తె లు నుదుటన బోట్లు పెట్టి ,రాఖీ లు కట్టి ,టవల్ కప్పీ,అడవారికీ బౌస్ పిసులు రెండు రెండు కుడకలు చెతిలో పెట్టి చెక్కరి పోసి కలకాలం ఎలాంటి అటాం కాలు రాకుండా సుఖంగా ఉండాలని హరతి ఇచ్చి సాంప్రదాయం చాటుకున్నారు.

## యూత్ కాంగ్రెస్ అద్వర్యంలో జెండా ఆవిష్కరణ



మేడిపల్లి ఆగస్టు 09 (ప్రజా కలం ప్రతినిధి):65వ జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ గారి అద్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ చెసిన మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిల గెలుపు కోసం కృషి చేయాలని అలాగే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రజ ప్రభుత్వంలొ చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమలను ప్రజలకు తెలియజేసె కార్యక్రమం చెప్పటాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్ మర్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ యూత్ సభ్యులు మార్గం నవీన్ డప్పు ప్రేమ్ సాగర్ దుంపల శ్రీనాథ్ మ్యాకల రాజు జవ్వాజి జయంత్ ఎండీ కభీర్ మహేందర్ మధుకర్ రాజేందర్ రామస్వామి మెండు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. .



## 70 కోట్ల మంది మహిళల కి అంబేడ్కర్ కి మించిన అన్నయ్య ఎవరు...?

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 09:

మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా అలేఖ్య మహారాణి గృహంలో అంబేద్కర్ ఫోటోకి మహిళలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా అలేఖ్య మహారాణి మాట్లాడుతూ నేడు భారతీయ మహిళా లోకానికి.... ఓటు హక్కు, విద్యా హక్కు, ఉద్యోగ హక్కు, మహిళా కార్మిక హక్కు, మహిళా రాజకీయ హక్కు, ఆస్తి హక్కు, వివాహ, విడాకుల హక్కు,ఆర్థిక హక్కు ఇన్ని హక్కులు ఇచ్చిన దైవం అంబేద్కర్. వంటింటికి బంధీ ఐ పురుషుడి పాదాల క్రింద నలిగిపోయిన బానిసగా వున్న స్త్రీ సంకెళ్లను బద్దలు కొట్టింది బాబాసాహెబ్ అంబేద్కరే.. అందుకే "మహిళల పాలిట దేవుడైన "అంబేద్కర్ అన్నయ్య" ఏ రాఖీ కట్టకుండానే మహిళలకు " రక్షణ " కల్పించి మరియు వారిని స్వతంత్రులను చేసి భారత రాజ్యాంగం ద్వారా సమానత్వాన్ని,సమాన హక్కులు కల్పించినవారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాబట్టి ఈ దేశం లో మహిళలకు అంబేద్కర్ గారిని మించిన గొప్ప అన్నయ్య ఎవరు లేరు అన్నారు. ఈ కార్యక్రమంలో అలేఖ్య, సుకన్య, శ్వేతా, కవిత, రాజుబాయి, విజయ, ధన్సిక, మహాత్.ఉమేష్ మహారాజ్, పాల్గొన్నారు.

## డాంగ్ దేశ వీరయోధుడు,

### శిల్పత్ సూర్యవంశీకి జేజేలు !

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 09:

1821, 1822, 1823ఏటా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడా లాడించిన శిల్పత్ ఆదివాసీ మహాయోధుడు. గుజరాత్ రాష్ట్రంలోని "డాంగ్" అనే జిల్లా ఒకప్పుడు స్వతంత్ర దేశంగా కొనసాగింది. ఆ ప్రాంతానికి ప్రత్యేకంగా 5గురు రాజులు పాలించేవారు. అందులో శిల్పత్ సూర్యవంశీ పవార్ గారొకరు. నిజాం




పాలించిన తెలంగాణ వలే, వారి డాంగ్ దేశానికి సొంత నోట్ల కరెన్సీ ఉండేది. వీరు తమ ఆదివాసి జాతుల సంస్కృతి సాంప్రదాయం ప్రకృతి సంరక్షకులుగా, జల్ జంగిల్ జమీన్ కాపాడిన నిజమైన దేశభక్తుడు. వీరి పోరాటానికి బరోడా రాజు సాయజీరావు గైక్వాడ్ సంపూర్ణ మద్దతు పల్కడమే గాకుండా వారికి స్వయాన ఆశ్రయమిచ్చి మైత్రి సంబంధం నెలకొల్పాడు. అయితే చివరి 1823రోజుల్లో మాయమైనట్లు ఆయన ఆచూకీ ఇంతవరకు తెలియలేదు. అదే జిల్లాలోని ఆవ్వ తాలూకాలో డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహం ఉండడం తమకు స్ఫూర్తినిచ్చింది. ఆదివాసుల జీవన విధానం వారి బ్రతుకు తీరు తెన్నులపై అధ్యాయనం కోసం ముంబైకర్లు గుజరాత్ వచ్చారు. ఈ సందర్భంగా ముందుగానే మహానేత బీర్సా ముండా (9ఆగస్ట్) జన్మదినాన్ని పురస్కరించుకొని, తమ రారాజు శిల్పత్, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్లకు బహుజన ముంబైకర్లు ఘనంగా నివాళ్ళార్పించారు. ఈ పర్యటనలో సీతాగణేష్ పద్మశాలి, శారదా సంగిశెట్టి, తులసి రవ్వ, ధర్మేష్ పటేల్, సంతోష్ సర్వేకర్, దయభాయి చౌదరి, మూలనివాసి మాలజీ ఉన్నారు.

## హర్షిని అభిమానం హర్షనీయం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 09:

జాతీయ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం, రాఖీ పౌర్ణమి



పర్వదినాన్ని పురస్కరించుకొని మోర్తాడ్ మండల కేంద్రంలోని గిర్మాజీ హర్షిని తన అభిమానాన్ని చాటుకొని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి రాఖీ కట్టి అభిమానం చాటుకున్నారు. ఎందరో యువకులకు రాజీవ్ గాంధీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. యువత ప్రతిరోజు నూతన విషయాలను అధ్యయనం చేయాలని అన్ని రంగాల్లో రాణించాలని కోరుకున్నారు.

## మీడియా జిల్లా కార్యవర్గంలో రుద్రంగి జర్నలిస్టులు

రుద్రంగి, ఆగస్టు 09, (ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా



నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులుగా రుద్రంగి మండలానికి చెందిన సిటీ, చానల్, మైత్రి చానల్ కు చెందిన రిపోర్టర్ రాజు, అలాగే ప్రజాకలం దినపత్రిక రిపోర్టర్ ఎల్లాల నర్సారెడ్డి లను నియమించినట్లు యూనియన్ బాధ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాజు, నర్సారెడ్డి లు మాట్లాడుతూ.. మీడియా జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించిన తోటి జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సందర్భముగా వారికి ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు హార్థిక శుభాకాంక్షలు తెలియజేసారు.

## నిజామాబాద్ నగరంలోని రైతు బజార్, అమృత్ పథకం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ టి.వి.కృష్ణారెడ్డి!!



నిజామాబాద్: 9 / ఆగస్టు ప్రజా కలం ప్రతినిది: ముదస్సర్ అలీ

రైతులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు కల్పించడం మరియు వినియోగదారులకు కూరగాయలు, పండ్లు మరియు కూరగాయలను తక్కువ ధరలకు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రీతు బజార్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిజామాబాద్ టి.వి.కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ నగరంలోని పులాంగ్, వీక్లీ మార్కెట్, సుభాష్ నగర్ మరియు శివాజీ నగర్ ప్రాంతాలలో ఉన్న రీతు బజార్లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. వీటితో పాటు, జమల్వాడిలోని వీధి విక్రేతల ట్రేడింగ్ కాంప్లెక్స్, ఖాదిమ్‌గంజ్‌లోని వర్కింగ్ మార్కెట్ మరియు ఖలీల్వాడిలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్-వెజ్ మార్కెట్ కాంప్లెక్స్‌ను ఆయన పరిశీలించారు. కూరగాయల విక్రేతలు చాలా చోట్ల రీతు బజార్లను ఉపయోగించడం లేదని కలెక్టర్ గమనించి దీనికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్ల లోపల ప్రజలు కొనుగోలు చేయడానికి రావడం లేదని, రోడ్లకు ఇరువైపులా ఉన్న దుకాణాల నుండి కూరగాయలు కొనుగోలు చేస్తున్నారని పలువురు వ్యాపారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీని కారణంగా వారు రోడ్ల పక్కన కూరగాయలు, పండ్లు అమ్మాల్సి వచ్చింది.

రోడ్ల పక్కన అమ్మకాలు చేయడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని, ప్రభుత్వం భారీ నిధులతో ఏర్పాటు చేసిన రైటో బజార్లను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరాన్ని కలెక్టర్ నొక్కి చెప్పారు. కూరగాయలు, పండ్ల వ్యాపారులందరూ రోడ్ల పక్కన కాకుండా రైటో బజార్లలో అమ్మకాలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ నిర్ణీత ధరకు అమ్మకాలు చేస్తే, నాణ్యత, పరిశుభ్రత పాటిస్తే, వినియోగదారులు ఇక్కడి నుంచే వచ్చి కొనుగోలు చేస్తారని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సౌకర్యాలు, ఇతర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించి సూచనలు ఇచ్చారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా వినియోగదారులకు నేరుగా తాజా కూరగాయలను అందించడానికి రైటో బజార్ల వేదికను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. రైతు మార్కెట్ల అభివృద్ధికి, అవసరమైన ప్రాథమిక సౌకర్యాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. ఓల్డ్ గంజ్ ప్రాంతంలోని ఆక్రమణలను గుర్తించి, వాటిని తొలగించడానికి డీ-మార్కింగ్ చేయాలని, అన్ని రైతు మార్కెట్లు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండా, అమృత్ పథకం కింద తాగునీటి సరఫరాను మెరుగుపరచడానికి నగరంలోని నమ్ముడాడ మరియు గౌతమ్ నగర్‌లలో జరుగుతున్న మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులు నెమ్మదిగా సాగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. అంతకుముందు, నాగరం 300 క్వార్టర్స్‌లో ఉన్న బస్తీ దవాఖానను కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన వైద్యాధికారికి సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.



## మహిళల భద్రతకు బీజేపీ కట్టుబడి ఉంది

### -జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

### -బీజేపీ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

పెద్దపల్లి,ఆగస్టు 09:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పవిత్రమైన రాఖీ పౌర్ణమి సందర్భంగా పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం సోదర భావానికి,స్నేహానికి వేదికైంది.జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్షాబంధన్ కార్యక్రమానికి మహిళలు,ముస్లిం సోదరీమణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా మహిళలు బీజేపీ జిల్లా నాయకులు,కార్యకర్తలకు రాఖీలు కట్టి,వారి దీర్ఘాయుష్షు,శ్రేయస్సు కోరుకున్నారు.

ఈ కార్యక్రమం కేవలం రాఖీ కట్టడం మాత్రమే కాకుండా,మహిళల భద్రతకు,గౌరవానికి బీజేపీ కట్టుబడి ఉంటుందనే సందేశాన్ని కూడా చాటింది.మహిళా సోదరీమణులు చూపించిన ఈ ప్రేమ,అభిమానం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు.ముస్లిం మహిళలు సైతం ఈ వేడుకల్లో పాల్గొని,మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలనే సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది కేవలం ఒక పండుగ కాదు,ఇది మన సంస్కృతిలో భాగమైన సోదర ప్రేమకు,రక్షణకు ప్రతీక.ఈ రోజు మా కార్యకర్తలకు మహిళా సోదరీమణులు కట్టిన రాఖీలు,వారి పట్ల మరింత బాధ్యతతో పనిచేయాలనే స్ఫూర్తినిచ్చాయి.బీజేపీ ఎల్లప్పుడూ మహిళల సంక్షేమానికి,భద్రతకు పెద్దపీట వేస్తుందని తెలిపారు.అనంతరం రాఖీలు కట్టిన మహిళలకు ఆడపడుచుల కానుకగా చీరలను అందజేశారు.ఈ వేడుకల్లో జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,పల్లె సదానందం,చౌదరి మహేందర్,జంగా చక్రధర్ రెడ్డి,ఎల్లంపల్లి శ్రీనివాసరావు,మౌటం నర్సింగ్,అక్క పెల్లి క్రాంతికుమార్, శ్రీనివాస్ గౌడ్,కామ మహేందర్,రేవెల్లి సందీప్,భూషణవేణి మనోహర్,గుర్రాల హరీష్, దాసరి శ్రీకాంత్,వెంకటకృష్ణ,పెరిక సతీష్లతో పాటు కార్యకర్తలు,మహిళా సోదరమణులు, ముస్లిం సోదరీమణులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటిది

### -జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్

### -ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

పెద్దపల్లి,ఆగస్టు 09:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగమైన యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లిలో ఘనంగా జరిగాయి.జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం బొంకూరి అవినాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నెముక లాంటిదని అన్నారు.పార్టీ ఇచ్చే ప్రతి పిలుపునూ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తప్పకుండా పాటిస్తారని పేర్కొన్నారు.యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన చాలామంది నాయకులు భవిష్యత్తులో ఎమ్మెల్యేలు, ఎంపీలు,మంత్రులుగా ఎదిగారని గుర్తుచేశారు.యువత రాజకీయాల్లోకి వచ్చి దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ పట్టణ అధ్యక్షుడు భూషణవేణ సురేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్,మండల అధ్యక్షుడు జడల రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రావణ్, ఓదెల,జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్,దేవేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## కోరుట్ల ఎమ్మెల్యే నివాసంలో రక్షాబంధన్ వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 09(ప్రజా కలం) రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని శనివారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కు వారి సోదరి డాక్టర్ సమత రాఖీ కట్టారు.ఈ సందర్భంగా తన సోదరితో పటు కోరుట్ల నియోజకవర్గ సోదర సోదరిమనులకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు

## డా.బి.ఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డుకు అంగడి ఆనంద్ ,మెట్టు దాసు ఎంపిక



మేడిపల్లి ఆగస్టు 09: టోలాసు మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ 2025 26 సంవత్సరంకు గాను అందిస్తున్న అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డును ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన మెట్టు దాసు, భీమారం మండల వెంకటరావుపేట గ్రామానికి చెందిన అంగడి ఆనంద్ ను ఎంపిక చేసినట్లు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవార్డు కోఆర్డినేటర్ కాయితి శంకర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మెట్టు దాసు పత్రిక ప్రకటనలో తెలిపారు గత కొంత కాలంగా దాసు,ఆనంద్,లు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఈ సామాజిక సేవా విభాగంలో అవార్డును ప్రధానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డును ఈ నెల 17వ తేదీన సోలాపూర్ లో అందించనున్నట్లు తెలిపారు దాసుకు ఆనంద్ కు ఈ అవార్డు రావడం పట్ల అంబేద్కర్ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు తదితరులు అభినందించారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా కలం)రాఖీపూర్ణిమ పండగ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో రవీంద్ర ఉమెన్స్ జూనియర్ కళాశాల హాస్టల్ లో రాఖీపూర్ణిమ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాగసాకి




డే గురించి లయన్ సుద్దాల రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అమెరికా జపాన్ లోని నాగసాకి అనే పట్టణం పై అణు బాంబు వేసిన రోజు, యుద్ధాలతో ప్రజలకు, దేశాలకు ఎంత నష్టం జరిగిందో, ప్రస్తుతం అక్కడ గడ్డి కూడా మొలవని పరిస్థితి యుద్ధాల వల్ల కలిగే నష్టాన్ని విద్యార్థినిలకు వివరించారు.అనంతరం రాఖీ పౌర్ణమి ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థినిలు లయన్స్ క్లబ్ సభ్యులకు రాఖీలు అలంకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు, కార్యదర్శి జైపాల్ రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, మర్రి భాస్కర్, కలిగేటి మల్లేశ్, ఆల్రౌండర్ గంగాధర్, కళాశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ సుద్దాల రాజేశ్వర్ గౌడ్, రవీంద్ర జూనియర్ కాలేజ్ హాస్టల్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా కలం)యూత్ కాంగ్రెస్ 65 వసంతాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్ ఆధ్వర్యంలో మెట్ పల్లిలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పెంట ప్రణయ్ తేజ మాట్లాడుతూ పార్టీకి జవసత్వాలు, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు యూత్ కాంగ్రెస్ కీలకమైనదని పేర్కొన్నారు. సంస్థాగత ఎన్నికలలోనూ అటు సార్వత్రిక ఎన్నికలలోను పలుమార్లు యూత్ కాంగ్రెస్ గేమ్ చేంజర్ లా పనిచేసి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ పటేల్,జిల్లా జనరల్ సెక్రెటరీ వెల్కమ్ శివ, అబ్బ రాహుల్ ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇబ్రహీంపట్నం మండల జనరల్ సెక్రెటరీ ఆల్గాట్ సాయికుమార్, సమీర్, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ థాయ్సాన్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్, గబ్బర్ , శివ,సాయి, మనోజ్, ఉపేందర్ సింగ్ ప్రభాస్ సింగ్, కాశి, జగదీశ్, వసంత్, లక్ష్మణ్, గంగాధర్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాలకు సోలార్ ప్యానెల్స్

## -డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పెద్దపల్లి,ఆగస్టు 09:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని డిప్యూటీ సి.ఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క శనివారం సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశానికి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగం,ఉత్పత్తి పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర క్యాబినెట్



విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పై పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి రాష్ట్ర సెక్రెటరీ వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని,ప్రతి జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలు,వాటి పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలను వారం రోజులలో పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలలు,విద్యా సంస్థల వివరాలు,అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను వారం రోజులలో పంపాలని అన్నారు.

ఆర్వోఎఫ్ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు పంపిణీ చేసిన 6 లక్షల 17 వేల ఎకరాల్లో సోలార్ పంప్ సెట్ లో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు.ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములలో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు ప్రక్రియ మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటుపై కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ ఈ ఎన్.పి.డి.సి.ఎల్ గంగాధర్,కలెక్టరెట్ ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాఖీ పండుగతో సోదరభావం పెంపొందుతుంది

## -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి,ఆగస్టు 09(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తన సోదరీమణులు శ్వేత,శశికళతో కలిసి రాఖీ పండుగను జరుపుకున్నారు. మంథనిలోని రాజగృహాలో జరిగిన ఈ వేడుకలో వారు మధూకర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక అని, ఇది సోదరభావాన్ని పెంచుతుందని అన్నారు.కులమతాలకు అతీతంగా అందరూ ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు.అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రక్షగా ఉండాలని కోరుతూ రాఖీ కడతారని ఆయన వివరించారు.అనంతరం పలువురు మహిళలు మధూకర్‌కు రాఖీలు కట్టగా,మంథని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పుట్ట శైలజ కూడా పలువురు నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలకు ఆయన రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి

## -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి,ఆగస్టు 09:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను 420 హామీలతో నమ్మించి గొంతు కోసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆరోపణలు చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి,మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షపూరిత వైఖరి కారణంగా ఈ ఏడాది ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీరు అందని పరిస్థితి నెలకొందని అన్నారు.ప్రస్తుత నీటి లభ్యత ఆధారంగా ఖరీఫ్‌లో గోదావరి బేసిన్‌లో కేవలం 6 లక్షల ఎకరాలకే నీరివ్వాలని నీటి నిర్వహణ కమిటీ నిర్ణయించిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో కేవలం 55 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉండగా,3,93,430 ఎకరాల్లో వరి పంటకు,78,307 ఎకరాల్లో ఆరుతడి పంటలకు నీరివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.ఎస్సారెస్పీ ఫేజ్-1 కింద 9.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా,ప్రభుత్వం కేవలం 2.34 లక్షల ఎకరాలకు మాత్రమే నీరందించి,దాదాపు 7.3 లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టే పాపానికి ఒడిగట్టిందని ఆయన



మండిపడ్డారు.గత నెలలో 6.5 లక్షల ఎకరాలకు తగ్గకుండా నీరిస్తామని చెప్పి,ఇప్పుడు 2.3 లక్షల ఎకరాలకే నీరివ్వడం దారుణమని అన్నారు.ప్రభుత్వం లక్షలాది ఎకరాల్లో నాట్లు పూర్తవుతున్న తరుణంలో నీటి లెక్కలు ప్రకటించడంపై ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత గోదావరి జలాలను పరిపూర్ణంగా వినియోగించుకోవడం సాధ్యమైందని కొప్పుల ఈశ్వర్ చెప్పారు.2022లో వానాకాలం, యాసంగి కలిపి ఏకంగా 24.30 లక్షల ఎకరాలకు పైగా సాగవడం ఎస్సారెస్పీ చరిత్రలో రికార్డు అని అన్నారు.కాకతీయ కాలువతో పాటు డిస్ట్రిబ్యూటరీల కింద ఉన్న చెరువులను కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం నీటితో నింపిందని ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం ఎస్సారెస్పీ,ఎల్లంపల్లి, కడెంలలో 55 టీఎంసీలు ఉంటే, 550 టీఎంసీల నీటిని ఎన్ని ప్రాజెక్టుల్లో నింపుతారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా కొరత విలయతాండవం చేస్తుందని,దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా,కేవలం 4 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని,ఇంకా 5 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని అన్నారు.ప్రైవేట్ షాపుల్లో యూరియా బస్తా రూ.266కు బదులు రూ.350 నుంచి రూ.400 వరకు అమ్ముతున్నారని,దీంతో పాటు ఇతర ఉత్పత్తులు కూడా కొనాలని షరతులు పెడుతున్నారని ఆయన వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం యూరియా కొరత రాకుండా ఉండేందుకు బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచిందని,కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని 3 లక్షల టన్నులకు తగ్గించిందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రూ.49 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి,ఇప్పటివరకు కేవలం రూ.21 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు.కేసీఆర్ హయాంలో 11 విడతల్లో రూ.72 వేల కోట్ల రైతుబంధు వేశామని ఆయన గుర్తు చేశారు.ఇటీవల సోషల్ వెల్ఫేర్ మంత్రి 9 వేల కోట్లు ఒకేసారి ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని చెప్పడంపై ఆయన స్పందిస్తూ లెక్కలు తెలుసుకోకుండా మాట్లాడితే అభాసు పాలవుతారని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి పాలనలో 600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధాకరమని,దీనికి ప్రభుత్వ వైఫల్యాలే కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జెడ్పీటీసీ గంట రాములు,పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,జక్కుల శ్రీకాంత్,గోపు ఐలయ్య,నారాయణదాసు మారుతీ,జిట్టవేన ప్రశాంత్ కుమార్,బొడ్డుపలి శ్రీను,నిమ్మరాజుల సాగర్,హర్షన పెల్లి,శ్రీనివాస్, బుర్రి వెంకన్న, రామరాజు,రమణ,మాచర్ల నరేష్,తాటికొండ శంకర్,అత్తె చంద్రమౌళి,జక్కుల ముత్తయ్య, నూనె కుమార్,కనవేన శ్రీనివాస్,మేకల సంపత్,ఉప్పరి శ్రీనివాస్,కొట్ట భూమయ్య, ఆకుల గట్టయ్య,పెగడ శ్రీనివాస్,పుప్పాల తిరుపతి,అనిల్ గౌడ్, నారాయణ,రాజ్ కుమార్ సాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 65వ జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

గోదావరిఖని, ఆగస్టు 09: (ప్రజాకలం ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ 65 వ వార్షికోత్సవం సందర్భంగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాలతో రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో శనివారం ఖని రీగల్ సెంటర్ వద్ద సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి చేతుల మీదుగా జెండా



ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాల్వలింగస్వామి, మాజీ యువజన కాంగ్రెస్ నాయకులు ముస్తఫా మాట్లాడుతూ.. రాజకీయాల్లో, సమాజం లో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో ప్రతి ఒక యువకుడు దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఇప్పుడు ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ ఉన్నత స్థానం పదవుల్లో ఉన్న వాళ్ళంతా కూడా యువజన కాంగ్రెస్ లో చురుక్కుగా పనిచేసే ఆ స్థాయికి ఎదిగారని,దేశ భద్రత యువత పైన ఉన్నది కాబట్టే కాంగ్రెస్ పార్టీ యువతకి ప్రాముఖ్యతని ఇస్తుంది వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘం నాయకులు పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్,పెద్దేల్లి ప్రకాష్,చుక్కల శ్రీనివాస్,బెంద్రం రాజిరెడ్డి,దూళికట్ట సతీష్, కుడిదుల శివ,బాబుమియా,సింహాచలం, దాసరి విజయ్,నజీముద్దీన్ , బూర్ల శ్రీనివాస్,పంజా శీను,ఆడేపు దశరథం,సది భాస్కర్,అల్లి శంకర్,తౌటం శాంతి,దొంతుల కిరణ్ చొప్పరి శ్రీనివాస్,గంగ మల్లేష్,కన్నాల హరీష్,శివాజీ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# తబితా ఆశ్రమ పిల్లలే రేపటి మేధావులు

**- ఆశ్రమ పిల్లల శ్రేయస్సు, అభ్యున్నతికై నిరంతరం తోడ్పాటు అందిస్తా - వ్యాళ్ల హరీష్ రెడ్డి**

**- తబితా ఆశ్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ వేడుకలు**




గోదావరిఖని, ఆగస్టు 09: (ప్రజాకలం ప్రతినిధి) రామగుండం తబితా ఆశ్రమంలో శనివారం రాఖీ పండగను పురస్కరించుకుని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రామగుండం తబితా పిల్లల ఆశ్రమంలో రాఖీ పండుగను ఆశ్రమ పిల్లలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సామాజిక సేవకులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి హాజరై పిల్లలతో రాఖీ కట్టించుకుని స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం పిల్లలనుద్దేశించి వ్యల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. రాఖి పౌర్ణమి వేడుకలు అంటేనే మానవ సంబంధాలను ఏకం చేసే గొప్ప పండుగా అని అన్న చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్యలో ఉన్న ప్రేమ, బాధ్యత అనుబంధాన్ని సూచించే గొప్ప పండుగ అని ఈ రాఖి పౌర్ణమి వేడుకలు తబిత ఆశ్రమంలో పాల్గొనడం చాల సంతోషంగ ఉందన్నారు. తబిత ఆశ్రమ పిల్లలే రేపటి మేధావులు అని వారి అభ్యున్నతికి తనవంతు సహాయ సహకారాలతో తోడ్పాటునం దిస్తానన్నారు.ఆశ్రమ పిల్లల ప్రతిభ చురుకుతనం చూసి ముగ్ధుడయ్యానని కొనియాడారు. పిల్లలందరూ కష్టపడి చదువుకొని తాను అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని పిల్లల చదువుకు అవసరమైన తొడ్పాటు అన్నిరకాలుగా అందిస్తామన్నారు.అనంతరం మెదటి సారి తబిత ఆశ్రమానికి విచ్చేసిన వ్యాల్ల హరీష్ రెడ్డి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు ఘనంగా శాలువతో సత్కరించారు.ఈ వేడుకలలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ లతో పాటు మాజి కో- అప్షన్ సభ్యులు తస్నీమ్ బాను బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జహిద్ పాషా, వి హెచ్ ఆర్ సభ్యులు రాము, వంశీ,ఉదయ్, శ్రీనివాస్, రాజు, పోచం, ఎరవెల్లి శ్రీనివాస్, కరటే రాములు, రామస్వామి, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు గడప శ్రీకాంత్, వై. లెనిన్, మల్లికార్జున్, బాదే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# అక్కాతమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ

పెద్దపల్లి,ఆగస్టు 09:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. సోదరి-సోదరుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును కలిశారు.ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనకు రాఖీ కట్టి, ఆశీర్వాదం తీసుకున్నారు.ఈర్ల స్వరూప ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అంతేకాకుండా,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు కూడా చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి క్యాంపు ఆఫీసులో మంత్రి లక్ష్మణ్ కుమార్ కు రాఖీ కట్టిన ఏఎంసి చైర్మన్

**-రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి**

ఎండపల్లి, ధర్మపురి ఆగస్టు 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో రాఖీ పౌర్ణమి సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు లో ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమం లో గుండాటి జితేందర్ రెడ్డి గుండాటి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి తెలిపారు.

# చెక్క బీరువా మీద పడి చిన్నారి మృతి..

మల్లాపూర్ ఆగస్టు 09 ( ప్రజా కలం ప్రతి నిధి)

చెక్క బీరువా తొమ్మిది నెలల పాప పై పడి పాప మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామం లో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాఘవపేట గ్రామానికి చెందిన బైరీ రవి కుమార్ - మమత దంపతులకు కొడుకు కూతురు ఉన్నారు. ఐదు రోజుల క్రితం కొత్తగా బీరువా కొని సరైన స్థితి తో పూర్తిగా ఆమార్చలేదు శుక్రవారం సాయంత్రం కూతురు శివాని నీ బెడ్ లో పడుకోబెడితే కింద పడుతుందేమో అనే భయం తో కింద పడుకోబెట్టి తల్లి మమత ఇంట్లో పనులు చేస్తూ ఉండగా కొడుకు ఆడుకుంటూ వెళ్ళి బీరువా ను పట్టుకోవడం తో పక్కనే పడుకొని ఉన్న శివాని తల పై పడటం తో అక్కడిక్కడే మృతి చెందింది.తొమ్మిది నెలల పాప శివాని మృతి చెందడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. దీంతో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా యజ్ఞోపవీతం, హెూమం కార్యక్రమం..

గోదావరిఖని, ఆగస్టు 09: (ప్రజా కలం ప్రతినిధి)

రాఖి, నూలు పౌర్ణమి సందర్భంగా గోదావరిఖని పట్టణ మార్కండేయ కాలని శివాలయంలో యజ్ఞోపవీత కార్యక్రమంతో పాటు హెూమం నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఉదయం 9 గంటలకు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మొదలైన యజ్ఞోపవీతం హెూమ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొని, అర్చకులు రాఘవాచార్యులు వేదమంత్రోత్సవాల మధ్య జంజనాలను ధరించారు. అనంతరం హెూమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో పద్మశాలి కుల బాంధవులు యజ్ఞోపవీత కార్యక్రమంలో నూతన యజ్ఞోపవీతాన్ని ధరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండారి రాజమల్లు, భూర్ల దామోదర్, అనుమ రాయమల్లు, కొండి లక్ష్మీపతి, వంగ వీరస్వామి, వల్లకట్ల రాజేశం, నంబయ్య, పిట్ట లక్ష్మీ నరసయ్య, వడ్డేపల్లి దినేష్, మూర్తి, కొమురయ్య పోరండ్ల కొమురయ్య, వెంకటేశ్వర్లు, మాటేటి సతీష్, బోద్దుల వేణు, తాటిపాముల రాజేష్, శంకరయ్య, వేముల రజిత, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 09(ప్రజా కలం) పట్టణంలో ఆదివారం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ట్రాన్స్కో ఏ ఏ ఈ అమరేందర్ ఏ ఈ రవిలు పేర్కొన్నారు. సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ దృష్టితో పాటు లైన్లోని కొమ్మలు కొట్టడం వలన మెట్ పల్లి -1, 2 సెక్షన్ పరిసర ప్రాంతాలలో పరధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అమరేందర్, రవి లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలిగిస్తున్న అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు

# జిఎం కార్యాలయంలో రక్షా బంధన్ సందర్భంగా.. వృక్ష బంధన్..

- చెట్లను కూడా మన తోబుట్టువులా భావించాలి
- మానవ మనుగడకు ప్రాణవాయువు చెట్లు
- వేప చెట్టుకు రాఖీ కట్టిన జిఎం లలిత్ కుమార్



గోదావరిఖని ఆగస్టు 09: (ప్రజాకలం ప్రతినిధి)

ఆర్జి.1 ఏరియా జిఎం కార్యలయంలో "రక్షా బంధన్ సందర్భంగా – వృక్ష బంధన్" కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జిఎం కార్యాలయ ఆవరణలో ఉన్న వేప చెట్టుకు ఆర్జి.1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా రాఖీ కట్టటం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహొత్తరమైన పండుగ అని చెల్లి తన అన్నయ్య మహొన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని తెలిపారు.

అదే విధంగా రక్షా బంధన్ పండుగను అత్యంత ముఖ్య మైనదిగా భావిస్తున్న మనము మానవ మనుగడకు ప్రాణ వాయువు అందిస్తున్న చెట్లను కూడా ప్రతి ఒక్కరు తమ తోబుట్టువులతో సమానంగా భావించాలని, భుమి పై ఉన్నటు వంటి కార్బన్ డై అక్సిడ్ ను పిల్చుకొని స్వచ్చమైన ఆక్సిజన్ ను ప్రాణవాయువు అందిస్తున్న చెట్లు మన తోబుట్టువులతో సమానమని అన్నారు. ప్రతి ఒక్కరుకూడా రాఖిలతో సమానంగా చెట్లను నాటి పర్యావరణాన్ని మన ప్రకృతిని కాపాడాలని సూచించారు. దీనిని స్పూర్తిగా తీసుకొని "రక్షా బంధన్ తో – వృక్ష బంధన్" పండుగను జరుపుకోవాలని, ప్రతి ఒక్క కుటుంబం కుడా మన స్వంత ఫ్యామిలి వలే ప్రకృతితో కుడా మమేకం కావాలని జిఎం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్, డిజీ.ఎం ఫారెస్ట్ బానోతు కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు ఆంజనేయులు, వీరా రెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, మురళి, మదర్ హ్యూమన్ యుత్ సొసైటి పిట్టల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుల్లకోట విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృశ్యా విద్యుత్ కు అంతరాయం

### -రాజారాంపల్లి విద్యుత్ శాఖ ఏఈ

### బండి సమ్మయ్య విద్యుత్ వినియోగదారుల కు విజ్ఞప్తి

ఎండపల్లి, ఆగస్టు 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం పరిధిలో గుల్లకోట విద్యుత్ ఉపకేంద్రం లో ఆదివారం రోజున విద్యుత్తు మరమ్మత్తుల దృష్ట్యా కరెంటు సరఫరా నిలిపి వేయబడుతుందని రాజారాంపల్లి



విద్యుత్ శాఖ ఏఈ బండి సమ్మయ్య తెలిపారు గుల్లకోట, చర్లపల్లి, కొండాపూర్, ఆత్మకూర్ గ్రామాల విద్యుత్ వినియోగదారు లు ఇట్టి విద్యుత్ అంతరాయానికి రైతులు సహకరించగలరని మనవి సమయం ఉదయం 9:30గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంట ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేసి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మ తులు చేయబడునని ఎండపల్లి మండలం రాజారాంపల్లి విద్యుత్ శాఖ ఏఈ బండి సమ్మయ్య విద్యుత్ వినియోగదారులకు రైతులకు విజ్ఞప్తి చేశారు.

# ఆదివాసుల హక్కుల కోసం పౌరహక్కుల సంఘం నిరసన

### మధ్య భారతంలో హింసను ఆపాలని పౌర హక్కుల సంఘం డిమాండ్

పెద్దపల్లి,ఆగస్టు 09:( ప్రజా కలం ప్రతినిధి )

మధ్య భారతంలో ఆదివాసులపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ పౌరహక్కుల సంఘం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని అమరుల స్థూపం వద్ద పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ,ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బొంకురి లక్ష్మణ్,బొడ్డుపెల్లి రవి.మాట్లాడుతూ మధ్య భారతంలో అపారమైన ఖనిజ సంపదను దోచుకోవడానికి బహుళజాతి కంపెనీలు, కార్పొరేట్ సంస్థలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరిస్తోందని ఆరోపించారు.దీనివల్ల అడవుల్లో ఉన్న ఆదివాసులపై హింస,నిర్బంధం కొనసాగుతోందని తెలిపారు.బస్తర్ ప్రాంతంలో 250 పోలీస్ క్యాంపులు ఏర్పాటు చేసి,8 లక్షల పారా మిలటరీ బలగాలతో కూంబింగ్‌లు, బూటకపు ఎన్‌కౌంటర్ల ద్వారా ఆదివాసులను చంపుతున్నారని వారు ఆరోపించారు. 2005లో సల్వాజుడుం 2009లో ఆపరేషన్ గ్రీన్‌హంట్ 2015లో ఆపరేషన్ సమాధాన్ 2024లో ఆపరేషన్ కార్ పేరుతో పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు హత్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.కేవలం13 నెలల కాలంలోనే 600 మంది ఆదివాసులను ప్రభుత్వం చంపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మానవ హింసను అరికట్టి,ఆదివాసుల జీవించే హక్కును కాపాడాలని వారు కోరారు.దేశంలోని ప్రతిపక్ష పార్టీలు,వామపక్ష నాయకులు, మేధావులు,ప్రజాతంత్ర దేశభక్తులు ఆదివాసులకు మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి, ప్రజా సంఘాల నాయకులు నారా వినోద్, ఎరుకల రాజన్న,కట్ట విశ్వనాథ్,టి.రత్నకుమార్,రామిళ్ళ బాపు,గాండ్ల మల్లేష్,యాదవనేని పర్వతాలు,బండారి రాజలింగయ్య,నక్క సత్యనారాయణ,బండి శంకర్ గౌడ్,బియ్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# జిఎం కార్యాలయంలో రక్షా బంధన్ సందర్బంగా.. వృక్ష బంధన్

- చెట్లను కూడా మన తోబుట్టువులా భావించాలి
- మానవ మనుగడకు ప్రాణవాయువు చెట్లు - వేప చెట్టుకు రాఖీ కట్టిన జిఎం లలిత్ కుమార్



గోదావరిఖని ఆగస్టు 09: (ప్రజాకలం ప్రతినిధి)

ఆర్జి.1 ఏరియా జిఎం కార్యలయంలో "రక్షా బంధన్ సందర్భంగా – వృక్ష బంధన్" కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జిఎం కార్యాలయ ఆవరణలో ఉన్న వేప చెట్టుకు ఆర్జి.1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా రాఖీ కట్టటం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహొత్తరమైన పండుగ అని చెల్లి తన అన్నయ్య మహొన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని తెలిపారు.

అదే విధంగా రక్షా బంధన్ పండుగను అత్యంత ముఖ్య మైనదిగా భావిస్తున్న మనము మానవ మనుగడకు ప్రాణ వాయువు అందిస్తున్న చెట్లను కూడా ప్రతి ఒక్కరు తమ తోబుట్టువులతో సమానంగా భావించాలని, భుమి పై ఉన్నటు వంటి కార్బన్ డై అక్సిడ్ ను పిల్చుకొని స్వచ్చమైన ఆక్సిజన్ ను ప్రాణవాయువు అందిస్తున్న చెట్లు మన తోబుట్టువులతో సమానమని అన్నారు. ప్రతి ఒక్కరుకూడా రాఖిలతో సమానంగా చెట్లను నాటి పర్యావరణాన్ని మన ప్రకృతిని కాపాడాలని సూచించారు. దీనిని స్పూర్తిగా తీసుకొని "రక్షా బంధన్ తో వృక్ష బంధన్" పండుగను జరుపుకోవాలని, ప్రతి ఒక్క కుటుంబం కుడా మన స్వంత ఫ్యామిలి వలే ప్రకృతితో కుడా మమేకం కావాలని జిఎం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్, డిజీ.ఎం ఫారెస్ట్ బానోతు కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు ఆంజనేయులు, వీరా రెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, మురళి, మదర్ హ్యూమన్ యుత్ సొసైటి పిట్టల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ ఎటాక్ తో యువకుడు మృతి

గొల్లపల్లి ఆగస్టు 09 ప్రజా కలం ప్రతినిధి మండలంలోని రాఘవపట్నంలో రాఖీ పండుగ పూట గ్రామంలో విషాదం నెలకొంది. రాఖీ పండుగకు అక్క బంధువులు రాగా రాఖీలు కట్టిన అనంతరం



భోజనం చేసి పడుకున్న యువకుడు నిద్రలోనే ప్రాణాలు విడిచిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామంలోని గరిగంటి అనిల్ (24) అనే యువకుడు హైదారాబాద్ లో పీజీ చదువుతున్న అనిల్ రాఖీ పండుగకు నాలుగు రోజుల ముందు ఇంటికి రాగా అక్క, బంధువులు రాఖీ కట్టిన అనంతరం భోజనం చేసి మధ్యాహ్నం పడుకున్నాడు. సాయంత్రం నిద్ర లేపడానికి వెళ్లగా కదలిక లేక పోవడంతో వెంటనే ప్రభుత్వ అస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా నిద్రలోనే హార్ట్ ఎటాక్ వచ్చినట్లు భావిస్తున్నారు. రాఖీ కట్టినా తమ్ముడు మృతి చెందడం తో అక్కా,బంధువులు బోరున విలపిస్తున్నారు

# తోబుట్టువుల ప్రేమానురాగాలకు చిహ్నంగా రాఖీ పౌర్ణమి

గొల్లపల్లి ఆగస్టు 09 ప్రజా కలం ప్రతినిధి మండలంలో శ్రావణ పౌర్ణమి రాఖీ వేడుకలు సోదర సోదరీమణులు రాఖీలు కట్టి తమ ప్రేమనురాగాలను పంచుకున్నారు.అనంతరం సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు అందజేశారు. ప్రతి కష్టంలో



సోదరులు తొడుంటారనే విశ్వాసానికి గుర్తు రాఖీ పండుగ శ్రావణ మాసంలో జరుపుకుంటారు.సోదర సోదరీమణుల అనుబంధం అనురాగం,ఆత్మవిశ్వాసం అన్ని సమపాళ్లలో కలిసిన బంధమే ఈ రక్త సంబంధం..ఈ పండుగను గుర్తు చేస్తుంది.రాఖీ అంటే రక్షణ అని అర్థం సోదరి తనసోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఎల్లవేళల అండగా,రక్షణగా ఉండాలని దీవిస్తారు. రాఖీ పండుగను కుటుంబ సభ్యులు,స్నేహితులతో కలిసి జరుపుకుంటారు

# రామప్ప దేవాలయం ను సందర్శించిన కెనడా దేశస్తురాలు

ములుగు/వెంకటాపూర్ ,ఆగస్టు 09 ప్రజాకలం:-

మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను కెనడ దేశానికి చెందిన మారిషన్ కేథరీన్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులుహరిశ్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళా ప్రాముఖ్యత గురించి స్టేట్ టూరిస్ట్ గైడ్ సాయినాథ్, టూరిజం గైడ్ విజయ్ కుమార్ లు వివరించారు అనంతరం రామప్ప చెరువు ను సందర్శించారు



# అక్క చెల్లెలి అన్న తమ్ముళ్ల ఆత్మీయతకి ప్రతీక రక్షాభంధన

### -ఎవరెక్కడ ఉన్నా తల్లిగారి ఇంటికి చేరుకోవడం అనవాయితీ.

### -అన్న తమ్ముళ్లకి రాఖీ కట్టి పర్వశించిన తోబుట్టువులు.



(వరంగల్ /వర్దన్నపేట ) ఆగష్టు 09 ప్రజాకలం ప్రతినిది :

రాఖీ పండుగ అంటేనే ఆత్మీయ అనురాగాలకి ప్రతీక, వర్దన్నపేట పట్టణ కేంద్రంలోని ఆడపడుచులు అన్న తమ్ముళ్ళకి రాఖీ కట్టి ఆత్మీయ అనుబంధాలను స్మరించు కుని తరించిపోయారు. ఆడపడుచులు, అన్న తమ్ముళ్ల, ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షా బంధన్ అని,ఆడబిడ్డలు ఎంతటి దురాన ఉన్నా అన్నకి గానీ, తమ్మునికి గానీ, రాఖీ కడితే వారి చేతికి కట్టె రాఖీ శ్రీ రామ రాక్షగా ఉంటుందని వారి నమ్మకం.

అందుకనే ప్రతి ఆడ పడుచు ఎంత దురాన ఉన్నా అన్న తమ్ముళ్ళకి రాఖీ కట్టి తరించిపోతారని పూర్వకులు చెబుతున్నారనేది వారి నమ్మకం. అందుకనే ప్రతి సంవత్సరం రాఖీ పండుగ రాగానే ఆడపడుచులు వారి వారి పుట్టింటికి వెళ్లి తోబుట్టువులకి రక్షాబంధన్ కట్టి తొడవుట్టిన ప్రేమానురాగాలు పంచుచుకుని ఆనందపడుతారు.

# ఆదిమ తెగల సాంస్కృతిక పునర్జీవంతోనే ఆదివాసి తెగల ఐక్యత అభివృద్ధి సాధ్యం

### -ఆదివాసి టాప్ 10 టీమ్



ఎటపాక, ఆగస్టు 09 ప్రజాకలం ప్రతినిది:

ఆగస్టు 9 మండల పరిధిలోని ఎటపాక గ్రామం నుండి ఆదివాసి టాప్ టెన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఎటపాక గోలగట్ట ,కొండపల్లి మంగువాయి గ్రామాల మీదుగా నిర్వహించి తాటాకులగూడెం లో గల కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అక్కడి నుండి పాండురంగా పురం, మీదుగా కోయ భాష పాటలు నృత్యాలతో భారీ ర్యాలీ తో బీర్సా ముండ ఆదివాసి కాలనీ నల్లకుంట చేరుకొని అక్కడ జెండా ఆవిష్కరణ చేసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆదివాసి ఉద్యమ స్ఫూర్తి కీ.శే. బీర్సా ముండ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ ...ఆగస్టు 9 న ఐక్యరాజ్యసమితి 1994 ఆదివాసుల హక్కుల దినంగా ప్రకటించిందని అన్నారు. ఈ హక్కుల దినాన్ని ప్రతి సంవత్సరం ఆదివాసీల అభివృద్ధి ,సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కొరకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివాసీల అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సంకల్పం తో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రకటించిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఆదివాసి దినోత్సవాన్ని ప్రతి గ్రామం లో ఘనంగా నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఆదివాసుల ఐక్యతను సాటాలని అన్నారు కోరారు ఆదివాసీల చిరకాల కోరిక ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున సెలవు దినంగా ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదిమ తెగల సాంస్కృతిక పునర్జీవనంతోనే ఆదివాసీల తెగల ఐక్యత ,అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.టాప్ టెన్ ఎటపాక మండల నాయకులు తెల్లం నవీన్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 స్థానంలో "ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని " చేసి ఆదివాసి జీవితాలకు వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు అలాగే

నూప అనిల్ మాట్లాడుతూ.. పోలవరం నిర్వాసితులు సర్వస్వం త్యాగం చేశారని వారికి పోలవరం నిర్వహితులకు భూ నిర్వాసితుల చట్టం 2013 ప్రకారం పూర్తి నష్టపరిహారం ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని కోరారు బంగారు వెంకటేశ్వర్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ ఆదివాసి గూడేలను ఐక్యత తో ఏకతాటిపై నడిపే ఆదివాసి పూజరులు ,పట్టేళ్లకు హిందూ పూజారులు ,పాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చిన విధంగా ఆదివాసి పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఆదివాసి భాష సాహిత్యం పరిరక్షణకు ఆర్టికల్ 29 ప్రకారం ప్రభుత్వాలు ,గిరిజన సంక్షేమ శాఖ వారు ప్రత్యేక గ్రాంటు ఇచ్చి కోయ భాష పరిరక్షించాలని కోరారు. రంపచోడవరం కేంద్రంగా ఐదవ షెడ్యూల్ భూభాగంలోని పోలవరం నియోజకవర్గంలోని మండలాలు రంపచోడవరం నియోజకవర్గంలోని మండలాలను కలిపి ప్రత్యేక ఆదివాసి జిల్లాగా ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో తెల్లం నవీన్ బాబు, ఉమ్మాల దుర్గారెడ్డి, ఇర్పమంగేశ్వరరావు, తుర్రం అర్జున్, బాడిస వెంకటేశ్వర్లు,తెలం రాములమ్మ (సర్పంచ్)ఆట రాష్ట్ర నాయకులు పండా కిరణ్ కుమార్, కుర్సం సుబ్బారావు, ఆదివాసిసంక్షేమ పరిషత్ ప్రచార కార్యదర్శి సోడే మురళి, మురం వీరభద్రం, ముద్దరాజు, , డాక్టర్ రామకృష్ణ, శ్యామల శంకర్ , గుండి కోటేశ్వరరావు, తెల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..

పెద్ద శంకరం పేట,ఆగస్టు 9, ప్రజాకలం, ప్రతినిధి, లావణ్య దంతెల

పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రక్షలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ పెద్దలు స్వయంసేవకులు ఒకరికి ఒకరు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం కలిసి దేశానికి ధర్మానికి రక్ష అంటూ రాఖీలను కట్టుకున్నారు . గృహాలలో అన్న తమ్ములకు అక్క చెల్లెలు రాఖీలు కట్టడంతోపాటు మిఠాయిలు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మాజీ ఎంపిటిసి సుభాష్ గౌడ్.. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందుకూరి రవీందర్.. ఆర్ఎస్ఎస్.. శిశు మందిర్ ప్రబంధ కార్యని బాధ్యులు పున్నయ్య. శ్రావణ్ కుమార్. మోహన్ లాల్. రవి వర్మ. జైహింద్ రెడ్డి. సీతారామారావు. సతీష్ గౌడ్ వీరప్ప.. మధు. మల్లేశం. ఆనంద్. లక్ష్మీనారాయణ అధిక సంఖ్యలో స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు..

## అన్న చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపం రాఖీ పండుగ



మేడిపల్లి ఆగస్టు 9(ప్రజాకలం న్యూస్)

అన్నా చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతిరూపం రాఖీ పండుగ అన్నారు ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహనాయక్. రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం తన సోదరి డాక్టర్.జ్యోతి మేడిపల్లిలోని తన నివాసంలో ఆయనకు రాఖీ కట్టారు.రాష్ట్రంలోని ప్రతి అక్కా చెల్లెల్లు రాఖీ పండుగను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఈ సందర్భంగా నరసింహ నాయక్ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహకు రాఖీలు కట్టిన మహిళలు

ప్రజా కలం ప్రతినిధి మెదక్ ఆగస్టు 09 రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మండల కేంద్రమైన రేగోడ్ లో శనివారం జరిగిన రాఖీ




పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక మాజీ సర్పంచ్ మన్నే విజయ్ భాస్కర్ గృహంలో లక్ష్మి వకుల అపర్ణ అద్వైహిత మహిళలు మంత్రికి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి యోగ క్షేమాలు తెలుసుకున్న మంత్రి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రేగోడ్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల విషయంపై మంత్రి ఆరా తీశారు.పలువురు తమ సమస్యలను మంత్రి దామోదర్ దృష్టికి తీసుకు వెళ్ళారు. కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి పూజ చేసిన మంత్రి

ప్రజా కలం ప్రతినిధి మెదక్ ఆగస్టు 9 ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అందోల్ విజయలక్ష్మి మహేష్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరి కావడంతో గృహ నిర్మాణం జరుగుతున్న సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం పూజ చేసి కొబ్బరికాయను కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ గృహం నాణ్యత గా నిర్మాణం చేసుకుంటేనే డబ్బులు వస్తాయని చెప్పారు.ఈలబ్ధిదారులు సైతం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్లు నిర్మించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మాజీ జెడ్పిటిసి యాదగిరి, మాజీ సర్పంచ్ మన్నె భాస్కర్, వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే శ్రీధర్ గుప్తా,రాధా కిషన్ గుప్తా, మాజీ కోషన్స్ సభ్యులు చోటు మియా, మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.





## బోడుప్పల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు...

### భారతీయ జీవన హౌన్నత్యానికి ప్రతీక రక్షాబందన్..తోటకూర వజ్రేష్ యాదవ్

మేడిపల్లి ఆగస్టు 9(ప్రజాకలం న్యూస్)

దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబందన్ పండుగ అన్నా చెల్లెలు,అక్కా తమ్ముడు, సహెూదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో బోడుప్పల్ లోని హనుమాన్ దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి రాఖీ రక్షా బందన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాయిని అమృతం అద్యక్షన జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్,బుర్ర శంకర్ హైకోర్ట్ న్యాయవాది బుర్ర శంకర్,సంఘం అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్న ప్రొఫెసర్ మాసన చన్నప్ప పాల్గొని రాఖీ పౌర్ణమి విశిష్టత ను గూర్చి మాట్లాడారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఐకమత్యం చాలా ముఖ్యమని అలా ఉంటే ఏదైనా సాదించు కొనవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథుల ను ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు వర్గాలు వెంకటస్వామి,కార్యదర్శి బేతి మధు మోహన్, సంక్షేమ సంఘం అధ్యక్షులు డోర్నాల విజయ కుమార్,యువజన సంఘం అధ్యక్షులు నవీన్, ముఖ్య సలహాదారు డా:లక్ష్మీ వీరమల్లు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అందరూ కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వి.నర్సింగరావు,

కె.సమ్మయ్య,ఎం. సత్యనారాయణ.బి.శ్రీనివాస్,ఎన్ రవి,వై.విష్ణు,ఎన్ ఓంకార్,ఎన్.మల్లేశం,ఎం ఉపేందర్,డా:రామచంద్రం,ఎన్ మధు,జి.యాదగిరి,కె. సదానందం,జి.పరమేశ్ కార్యవర్గ సభ్యులు కుల బంధువులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్బర్ పేట-భూంపల్లి పీహెచ్ సి ని అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ : కె.హైమావతి



సిద్దిపేట జిల్లా:09 ఆగష్టు

( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లోని అక్బర్ పేట-భూం పల్లిలో శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. పిఎచ్ సి పీల్డ్ నర్సు,ఆయమ్మ, నైట్ వాచ్ మెన్ తప్ప మిగతా సిబ్బంది గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇద్దరు మాత్ర మే సెలవు మంజూరు అయినట్లు అటెండెన్స్ రిజిస్టర్ లీవ్ లెటర్ లు ఉన్నాయని మిగతా స్టాఫ్ గైర్హాజరైన వారికి యాక్షన్ తీసుకోవాల్సిందిగా కంప్లైంట్ రాసి డిఎం అండ్ హెచ్ఓ కి ఫోన్ ద్వారా తెలిపారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ శనివారం ఒక్క పేషెంట్ ఎంట్రీ లేనందుకు అసహనం వ్యక్తం చేశారు. రోజు ఎంత మంది పేషంట్ లు వస్తారు ఎలాంటి కేసులు వస్తాయని ఆరా తీశారు. ఫార్మా రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ కౌంట్, ఫార్మా కౌంట్, ఓ పి కౌంట్ తప్పనిసరిగా మ్యాచ్ కావాలని ఆదేశించారు. 24/7 అందు బాటులో ఉండాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరిం చారు.

## మనస్తపంతో రైతు మృతి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఆగష్టు 09.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల వరిధిలోని మంతూర్ గ్రామంలో భూమి కొనుగోలు చేసినప్పటికీ సదరు భూమి అమ్మిన వారు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో మనస్తాపం చెంది ఓ రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం మంతూర్ గ్రామంలో చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని మంతూర్ గ్రామానికి చెందిన చెలిమెల మల్లేశం (49) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తారు. అదే గ్రామానికి చెందిన రిమ్మనగూడ బొందవ్వ వద్ద 854 అ/2, 855 సర్వే నెంబరులలో 2 ఎకరాల 12 గుంటల విస్తీర్ణం గల భూమిని 10 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా అట్టి



భూమిని రిజిస్ట్రేషన్ చేయడంలేదు. ఇదే విషయం గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడిచ్చినప్పటికీ కూడా బొందవ్వ వాళ్లు భూమి రిజిస్ట్రేషన్ చేయలేదు. ఈ భూమి తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయకుండా తుప్పతి దుర్గయ్య, తుప్పతి స్వామి, కందూరి బుచ్చవ్వ ఈ ముగ్గురు వ్యక్తులు అడ్డుపడుతున్నారు. మల్లేశం ఇదే విషయం తరచూ కుటుంబ సభ్యులతో చెప్పుకుంటూ మదనపడుతుండేవాడు. ఇంకా ఎన్ని రోజులైనా అట్టి భూమి నాకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వరని తీవ్ర మనోవేదన చెంది శుక్రవారం కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లిన తర్వాత ఇంట్లో ఎవరులేని సమయంలో చెలిమెల మల్లేశం పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు వచ్చి 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మల్లేశం మృతి చెందారు. మృతుడి భార్య చెలిమెల లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ కుంచెం మానస పేర్కొన్నారు.



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రాఖీ కడుతున్న వాకిటి పద్మ అనంతరెడ్డి

## మంత్రి కోమటిరెడ్డి,ఎమ్మెల్యే కుంభం కి రాఖీలు కట్టిన వాకిటి పద్మ

వలిగొండ ఆగస్టు 9 ప్రజాకలం:దేశ వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.రాఖీ పౌర్ణమి పండుగ సోదర,సోదరీమణుల అనుబంధాన్ని మరింత బలపరిచే నేడుకలతో తెలంగాణలో ఉత్సాహంగా జరిగింది.రక్షాబంధన్ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి,రాష్ట్ర రోడ్లు భావనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు,రాఖీలు కట్టి వారి పట్ల తన ఆప్యాయతను చాటుకన్నారు.అనంతరం పరస్పరం స్వీట్లు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వాకిటి పద్మ తన సొంత సోదరిలాంటిదని చెప్పుకొచ్చారు.రాఖీ పండుగ అన్న-చెల్లెలు,అక్కా-తమ్ముళ్ల బంధాన్ని మరింత గాఢం చేస్తుందని,ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి రాఖీ కడుతున్న వాకిటి పద్మ

## రేగోడు పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన డిఎస్పి ప్రసన్నకుమార్

ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 09 రేగోడు పోలీస్ స్టేషన్లో మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా




డిఎస్పీ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి వాహనదారుడు ప్రయాణాలు చేసేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని వృత్తిలో లేని జర్నలిస్టులు తమ వాహనాలకు ప్రెస్ అని తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లు వేసుకొని కనబడితే రోడ్లపై వాహనాలు నడుపుతే సిజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య,ఏఎస్ఐలు పెంటయ్య, శంకర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మానవ సంబంధాలను ఏకం చేసే గొప్ప పండుగ

### -మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఆగష్టు09.

సోదర సోదరీమణుల మధ్య ఆత్మీయతా అనుబంధం పెంచేది ఈ రాఖీ పండుగ అని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఆడపడుచులు ఫరూక్ హుస్సేన్ కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరుడు, సోదరి మధ్యలో ఉన్న ప్రేమ, బాధ్యత అనుబంధాన్ని సూచించే గొప్ప పండుగే రాఖీ అని అన్నారు. తెలంగాణలో కుల మతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకునే పండుగల్లో ఇదొక గొప్ప పండుగ అని అన్నారు. ఈ పండుగ ద్వారా మానవ సంబంధాల గొప్పతనం గుర్తు వస్తుందన్నారు.అనుబంధాలకు రక్ష... ఆత్మీయతను పెంచే గొప్ప పండుగ రాఖీ అని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక రాఖీ పండుగ బంధాలను అతికించే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని, దేవుడి దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తోడంగి సత్తమ్మ, బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూర్, స్వామి, మహేశ్, అనీల్, మహిళా సోదరీమణులు చెప్యాలా సంతోష, చీరాల వెంకటమ్మ, చీరాల మానస, చింతకింది శ్యామల, చింతకింది అక్షయ, బెండ్ల లక్ష్మి, కాసుల వినోద, భాగ్యశ్రీ, నర్సవ్వ, దుడుక వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## నాయినీ కుటుంబంలో
# రాఖీ పండుగ వేడుకలు

హైదరాబాద్,ఆగస్టు09,(ప్రజా కలం ప్రతినిధి)
శనివారం రాఖీ పండుగ సందర్భంగా మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్మిక నాయకులు వీ శ్రీనివాస్ రెడ్డికి తన నివాసంలో తన సోదరీమణులు టీ శైలజా రెడ్డి,నాయిని శిల్పా రెడ్డి రాఖీలు కట్టారు. అదేవిధంగా



నాయిని దేవేందర్ రెడ్డికి వారి సోదరీమణులు వి సమతారెడ్డి రాఖీ రాఖీ కట్టారు.నాయిని సాత్విక్ రెడ్డికి నాయిని సాన్వి రెడ్డి రాఖీలు కట్టారు.

# డీసీఎం ఢీ కోని అక్కడికక్కడే మృతి చెందిన వ్యక్తి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు

శంషాబాద్ ఆగస్ట్ 9,(ప్రజా కలం)
డిసిఎం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం సమయంలో ఫిర్యాదుదారుని భర్త మంచెర్ల సిద్దులు తొండుపల్లి నుండి శంషాబాద్‌కు తన బైక్ నెంబర్ ఏపీ 28డీసీ 2286 పై వెళుతుండగా, మార్గమధ్యలో సమయం ఉదయం 07:50 గంటలకు ఫిర్యాదుదారురాలి భర్త తొండుపల్లి బస్టాప్ దగ్గరకు చేరుకోగానే, అదే సమయంలో అదే దిశలో ఒక డీసీఎం నెంబర్ (టిఎస్ 07 యూజి 3608 డ్రైవర్ రంజాన్ సింగ్ తన వాహనాన్ని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఫిర్యాదుదారురాలి భర్త బైక్‌ను



వెనుక నుండి ఢీకొట్టడంతో ఆమె భర్త మంచెర్ల సిద్దులు ఎన్. హెచ్.44 రోడ్డుపై పడిపోవడంతో ఆమె భర్త తల, చేతులపై తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మరణించాడు. ఫిర్యాదుదారుని భర్త ప్రమాద సమాచారం ఆమె గ్రామస్థురాల ఫోన్ కాల్ ద్వారా అందింది. డీసీఎం డ్రైవర్ పై చట్ట రీత్యా తగు చర్య తీసుకోవాలని అభ్యర్థించాగా ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు శంషాబాద్ పోలీసులు తెలిపారు.

## మంత్రి సీతక్కచే రాఖీ కట్టించుకొని ఆశీర్వాదం తీసుకున్న ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా కలం)
తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ని ప్రజా భవన్ లో రాఖీ పండుగ



సందర్భంగా ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాఖి కట్టించుకుని అక్క దగ్గర ఆశీర్వాదం తీసుకున్న బోయపల్లి రాఘవేందర్ రెడ్డి





# ముద్దం నర్సిహా యాదవ్ ఇంత రాఖీ వేడుకలు

కంటోన్మెంట్:ఆగస్టు 10: ప్రజాకలం ప్రతినిధి
బోయిన్ పల్లి డివిజన్ లో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పోరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఇంటి వద్ద రాఖీ సందడి నెలకొన్నది. ఒకవైపు తన సోదరీమణులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు స్థానికంగా నివాసముంటు న్న ముస్లిం మహిళ స్వయంగా ముద్దం నరసింహ యాదవ్ కు రాఖీ కట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పండుగలు వేరైనా ఆత్మీయ అనురాగానికి హద్దులు లేవని ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. స్థానిక నాయకుడిగా, ప్రజా సంక్షేమాన్ని కోరుకునే వ్యక్తిగా స్థానికులు తనపై అభిమానం చూపుతున్నారని ఆయన స్పష్టం చేశారు. రాఖి పండగ సందర్భంగా డివిజన్ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు.

ముద్దం నరసింహ యాదవ్ ఇంట్లో నిర్వహించిన రాఖీ వేడుకలకు మహిళా మణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసి, స్వీట్లు పంచిపెట్టారు.

# రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్న నేరేడ్మెట్ కార్పొరేటర్



మల్కాజిగిరి,ఆగస్టు09, (ప్రజా కలం ప్రతినిధి)
నేరేడ్మెట్ డివిజన్‌లో జాతీయ కార్యనిర్వాహక సభ్యురాలు గీతి మూర్తి,డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య అద్వర్యంలో జరిగిన రాఖీ పౌర్ణమి వేడుకలకు జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి శనివారం రాఖీ పండుగ కార్యక్రమంలో నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి డివిజన్ నాయకులు నాయకురాలు పాల్గొన్నారు.జిహెచ్ఎంసి సిబ్బంది నిత్యం డివిజన్ కోసం కష్టపడి పనిచేస్తున్నారని,వారితో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సోదరీమణులు రాఖీ కట్టి, స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమములో గీతామూర్తి,సీనియర్ నాయకుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య,రాజి రెడ్డి,సత్యనారాయణ,శర్మ, వరాన్ జైన్,శ్యామ్, పర్వతాలు,బాస్కర్ గౌడ్, ఆకారం సాయి,దినేష్, పవన్, సాయి,ధనలక్ష్మి, నరేందర్,నర్సమ్మ మరియు డివిజన్ సీనియర్ నాయకులు,మహిళా నాయకురాలు,పార్టీ సభ్యులు జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# రాఖీ పండగా రోజు మహిళకు ఎమ్మెల్యే శ్రీగణేష్ దండం

### మహిళల ఆశీర్వాదంతోనే నియోజక వర్గానికి మరిన్ని సేవలు శ్రీగణేష్



కంటోన్మెంట్: ఆగస్టు 10: ప్రజాకలం ప్రతినిధి
కంటోన్మెంట్ నియోజకవర్గంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు రాఖీ కట్టి స్వీట్లు పంచిపెట్టారు.ఆడబిడ్డల ఆర్థిక సాధికారతోనే అసలైన రక్షాబంధన్ అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ వేడుకలని తెలిపారు.

అందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.మహిళా సోదరీ మణులను కోటీశ్వరులను చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వము కృత నిశ్చయం తో ఉందని,మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని స్పష్టం చేశారు.మహిళల భద్రత, సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలను భాగ స్వాములు చేసేవరకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని వివరించారు. మహిళల ఆశీర్వాదంతోనే నియోజకవర్గానికి మరిన్ని సేవలు అండిస్థాని హామీ ఇచ్చారు.ఈ వేడుకల్లో స్థానిక జిహెచ్ఎంసి, కంటోన్మెంట్ లో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులు,ఆశా వర్కర్స్, అంగన్ వాడీ కార్యకర్తలు,మహిళా సోదరీమణులు పాల్గొన్నారు..





# హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దు

### వినూత్న రీతిలో బాలాపూర్ అవగాహన కల్పించిన బాలాపూర్ సిఐ సుధాకర్ పోలీసుల బృందం

మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా కలం)
హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దని బాలాపూర్ సిఐ సుధాకర్ అన్నారు.రక్షాబంధన్ కి వైవిధ్యంతో పాటు వినూత్న రీతిలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిఐ కే సుధాకర్ నేతృత్వంలో, మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్స్టేషన్ పరిధిలో గల శివాజీ చౌక్ చౌరస్తా దగ్గర ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శనివారం నాడు రక్షాబంధన్ కారణంగా ఎవరైతే హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడుపుతున్నారో పక్కకు తీసుకొచ్చి వాహనదారులకు తన మహిళ సిబ్బందితో రాఖీలు కట్టించడంతో పాటు మీరు హెల్మెట్ లేకుండా వాహనాలను నడపవద్దని ఏదైనా ప్రమాదం జరుగుతే, మీ కుటుంబం రోడ్డుమీద పడుతుందని దానికి కారణం కర్త, కర్మ, క్రియ మీరే అవుతారని సిఐ సుధాకర్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమానికి బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## అన్న చెల్లెల అనుబంధమే రాఖీ పండుగ

### మహేశ్వరంలో ఘనంగా రాఖీ పండుగ

మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా కలం)
అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీక శనివారం నాడు రాఖీ పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో రక్షాబంధన్ ఘనంగా నిర్వహించుకున్నారు. అనగానే అన్న చెల్లెల అనుబంధం గుర్తుకు



వస్తుంది.మహేశ్వరం నియోజకవర్గం వాసులు రాఖీ పండుగను ఘనంగా నిర్వహిస్తూ ఆడపడుచులు వారి అన్నలకు తమ్ముళ్లకు రాఖీ కట్టి సంతోషంగా ఉండాలని దీవించారు. రాఖీకి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఆనందంతో చెల్లి రాఖీ కట్టగానే సంతోషంలో ఉండిపోయిన కుటుంబ సభ్యులు అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ అనుబంధం

## అన్నా చెల్లెల అనుబంధాలకి రాఖీ ప్రతీక

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి రాఖీ కట్టిన శంషాబాద్ మాజీ జడ్పిటిసి తన్విరాజు

శంషాబాద్ ఆగస్టు 9, (ప్రజా కలం)
అన్నా చెల్లెల అనుబంధాలకి రాఖీ ప్రతీక అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మాజీ జడ్పిటిసి తన్విరాజు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మైలర్ దేవ్ పల్లి లోని తన ఇంటికి వెళ్లి రాఖీ కట్టారు.. అనంతరం స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అన్న చెల్లెల అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక గా నిలిచే రాఖీ పండుగను అనంతగిరి



మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి తమ తోబుట్టువుకు రాఖీలు కట్టేందుకు ఆడపడుచులు రావడంతో పల్లెలు, పట్టణాల్లో పండుగ వాతావరణం సంతరించుకున్నాయని దేశ సంప్రదాయానికి ఐక్యమత్యానికి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ ప్రత్యేకంగా నిలుస్తుందని వారు అన్నారు.



# దళిత మంత్రులపై 'మొసలి కన్నీరు'

## - నా పై విషం కక్కకండి
## -ద్వంద విధానాలు మానుకో
## -రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**సిద్దిపేట, ఆగస్టు 10 (ప్రజా కలం):**

దళిత మంత్రులపై ఆరోపణలు చేస్తూ, మరోవైపు సామాన్యుడైన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న తనపై విషం కక్కడం దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి అలవాటైందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విమర్శించారు. ఇది సమంజసం కాదని ఆయన మండిపడ్డారు. కమిషన్ చైర్మన్‌గా దుబ్బాక ఎమ్మెల్యేతోనే కాదు, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పర్యటించడం సహజమని వెంకటయ్య స్పష్టం చేశారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ పనితీరును ముఖ్యమంత్రి స్వయంగా ప్రశంసించారని గుర్తుచేస్తూ, కానీ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మాత్రం ఆ పని కనిపించకపోవడం విచారకర మన్నారు.




రేషన్ కార్డుల పంపిణీ, జిల్లా సమీక్షా సమావేశాలు, గవర్నర్ పర్యటనల్లో పాల్గొన్న తనను గుర్తించకుండా, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటనలో పాల్గొనడాన్ని భూతద్దంలో చూపించడం తగదని ఖండించారు.

రాష్ట్రంలో ఎక్కడ ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగినా, కమిషన్ అక్కడికి వెళ్లి అండగా నిలుస్తుందని, బడుగు బలహీన వర్గాల కోసం ప్రతిరోజూ శ్రమిస్తున్న తనపై నిందలు మోపడం సరికాదని హెచ్చరించారు.

చెరుకు శ్రీనివాస్ రెడ్డి వాడిన పదజాలం తన తండ్రి, గురువు ముత్యం రెడ్డి ఆత్మను క్షోభకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ భవిష్యత్తు ఉన్న నేతగా వయస్సులో పెద్దవారిని నోటి వచ్చినట్లు విమర్శించడం తగదని హితవు పలికారు. సభ్యసమాజం విస్తుపోయేలా మాట్లాడవద్దని సూచించారు.

# కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించి ఆదర్శంగా నిలవాలి

## కారం దోష రాజు గారి కారం దోశ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్





మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా కలం)

కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించి ఆదర్శంగా నిలవాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ లో మహేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన కారం దోష (రాజు గారి కారం దోశ ) టిఫిన్ సెంటర్ ఓపెనింగ్ కు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేయడం జరిగింది.ఓపెనింగ్ తదనంతరం మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి నివాసంలో రక్షాబంధన్ వేడుకలో ఎంపీ ఈటెల రాజేందర్ కి అందెల శ్రీరాములు యాదవ్ కి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకోవడం జరిగింది ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. అదే విధంగా నూతనంగా షాప్ ఓపెన్ చేసిన మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వం పట్టించుకోని ఇబ్బందులు పడుతున్న సమయంలో సొంతంగా బిజినెస్ ఏర్పాటు చేసుకొని పదిమందికి సహాయం చేస్తూ మనం కూడా పైకి ఎదగడం యువత అందరూ ఇలాంటి బిజినెస్ చేసుకోవాలని హోటల్ యజమాని మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు జరిగింది పిలువగానే షాప్ ఓపెనింగ్ వచ్చినందుకు ఎంపీ కి శ్రీరాములు యాదవ్ గారికి మీ బిజెపి కమిటీ భాగ్యనగర్ పార్లమెంటు కమిటీకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి, జంగయ్య యాదవ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కౌడి మహేందర్, కోడూరు సోమేశ్వర్,మీర్పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి,రవి నాయక్,శ్రీనివాస్ లతాశ్రీ, చేవ శ్రావణ్ నీలా రవి నాయక్, స్థూల ప్రభాకర్,వేణుగోపాల్ రెడ్డి, చిల్లంపల్లి రాజశేఖర్,మన్యం రవీందర్ రెడ్డి, ముఖేష్ ముదిరాజ్, మల్లికార్జున్ దామోదర్ రెడ్డి ప్రసాద్ కోట్ల గోపాల్ భాస్కర్ అరవింద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

మల్కాజిగిరి,ఆగస్టు09, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.గత మంగళవారం అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు శనివారం ఘటాభిషేకంతో ముగిసాయి. బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా శనివారం ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం ఘటాభిషేకం,అలంకరణ ఆరాగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు చివరి రోజు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు, అర్చకులు తులసి



వెంకట రమణా చార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ అభివృద్ధి కమిటీ వారు శాలువాతో సత్కరించారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామి వారి కృప కటాక్షం ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షా బంధన్ ఒక పండుగ మాత్రమే కాదు మన కుటుంబ బంధాలను మెరుగు పరిచే పవిత్రమైన సంప్రదాయం- మాజీ గవర్నర్ దత్తాత్రేయ



**హైదరాబాద్,ఆగస్టు 09,(ప్రజా కలం ప్రతినిధి)**

బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్ శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో కుటుంబ సభ్యులు, జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులై శ్రేయోభిలాషులతో రక్షా బంధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రక్ష బంధన్ పండుగ సోదరి సోదరుల ప్రేమ, ఆత్మీయతకు , అనురాగానికి ప్రతీక అని, ఒక సోదరి తన సోదరునికి రాఖీ కట్టి తన సంతోషాన్ని పంచుకోగా సోదరుడు ఎల్లవేళలా తన సోదరికి అండగా ఉంటానని సంకల్పం తీసుకుంటాడని పేర్కొన్నారు.ఈ రక్షా బంధన్ సందర్భంగా దత్తాత్రేయ మనవరాళు జశోదర,వేదాంషి మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులు, శ్రేయోభిలాషులు నాకు రాఖీ కట్టడం ఎంతో ఆనందాన్ని కలిగింగించిందని,ఈ కార్మికులు మన వీధుల్ని, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుతూ మన ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని, అటువంటి వారిని మన కుటుంబ సభ్యులుగా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు.తాను గతం లో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమానికై అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని, వారి ఉద్యోగ భద్రత, పెన్షన్లు,గ్రాట్యుటీ,పీ ఎఫ్, ఈ.ఎస్.ఐ లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాల పరిధిని విస్తృతం చేసి పారదర్శకతతో ముందుకు తీసుకెళ్లడం జరిగిందని గుర్తుచేశారు.ఈ రక్షా బంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని,అది మన కుటుంబ బంధాలను మరింత మెరుగు పరిచే పవిత్రమైన సంప్రదాయమని, ఈ పండుగను మనం ఆనందంగా జరుపుకోవడంతో పాటు, మన చుట్టూ ఉన్నవారితో ప్రేమ,సహాయం,రక్షణ కోసం అందరం పాటుపడుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సోదరీమణులు కూడా పాల్గొనడం తనకు మరింత సంతోషాన్ని కలిగించిందని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# కేటీఆర్,హరీష్ రావు,నాయకులకు రాఖీని కట్టిన కార్పొరేటర్ మేకల సునీత రాము

మల్కాజిగిరి,ఆగస్టు 9 (ప్రజా కలం ప్రతినిధి)

రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లతోపాటు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని తన క్యాంపు కార్యాలయంలో కలిసి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు.








# పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

## భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి
## రాష్ట్ర గిరిజన సమైక్య కార్యదర్శి అంజయ్య నాయక్ ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా కలం)

ప్రపంచ ఆదివాసీల గిరిజన దినోత్సవ సందర్భంగా బాలాపూర్ మండల సమితి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర గిరిజన సమైక్య కార్యదర్శి అంజయ్య నాయక్ ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది. బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 70 సంవత్సరాల నుంచి ఆదివాసు గిరిజనుల జీవితాలు మెరుగుపడలేదని ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో తండాల్లో బస్సు సౌకర్యం వాటర్ సౌకర్యం విద్యా లేక స్కూల్ లేక చాలామంది కష్టాలతో జీవితాన్ని గడుపుతున్నారని అలాంటి వారికి గిరిజన సంఘాలు ముందుకు వచ్చి వారికి మెరుగైన జీవితాన్ని ఇవ్వాలని ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన నామ మాత్రం పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని గిరిజనుల వెనుకబాటు తనానికి గిరిజనులే కారణమని అందుకు ముఖ్యంగా మీలో ఐక్యమత్యం లేదని మన పిల్లలను చదివించే స్తోమత మనకు లేదని మనమే అధైర్యపడి మన పిల్లల జీవితాలను మనం పాడు చేస్తున్నామని అన్ని కులాల వారు ప్రభుత్వం చే లబ్ధి పొందిన వారు ఉన్నారు కానీ ఆదివాసి గిరిజనుల బిడ్డకు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఇలాంటి టైములో ఆదివాసి గిరిజన సంఘాలు ఐక్యమత్యంగా ఉండి పోరాడాలని లేకపోతే మన పిల్లల భవిష్యత్తు అంధకారంలో ఉండిపోతుందని




అన్నారు. ఈ కార్యక్రమానికి బాలాపూర్ మండల సహాయ కార్యదర్శి బాలాపూర్ మండల గిరిజ గిరిజన సమైక్య కార్యదర్శి శత్రు నాయక్, బాలాపూర్ మండల రైతు సంఘ కార్యదర్శి జాజర్ల అంజయ్య, బాలాపూర్ మండల మహిళా కార్యదర్శి బి యాదమ్మ యాదవ్,దత్తు నాయక్,శ్రీను నాయక్ జిల్లాలో కూడా శాఖ కార్యదర్శి పాండు నాయక్ మరియు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com